ప్రజాజ్యోతి

వరంగల్


ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

శనివారం 21-06-2025



వరంగల్, జూన్ 20 :

వరుణుడి కరుణ కోసం అన్నదాతలు నిరీక్షిస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ఆరంభమై నెల రోజులు కావొస్తున్నా ఒక్క వాన కూడా సరిగా కురవకపోడంతో ఆకాశంవైపు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే నాటిన విత్తనాలకు చినుకమ్మ స్పర్ష తగిలితేనే మొలకెత్తే అవకాశాలున్నాయి. లేకపోతే విత్తనాలు ఎండిపోయి రైతులకు నష్టం వాటిల్లనుంది. ఉమ్మడి జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పంటల సాగుపై రైతులు సందిగ్ధంలో పడ్డారు.వానాకాలంలో నైరుతి రుతుపవనాలు నిర్ణీత సమయం కంటే ముందుగానే కేరళను తాకాయి. రోహిణి కార్తెలోనే చిరుజల్లులతో కూడిన వర్షాలు కురిశాయి. జూన్ రెండో వారంలోగా విస్తారం గా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. అయితే వర్షాలు విస్తారంగా కురవకపోవడంతో పంటల సాగుపై రైతులు సందిగ్ధంలో పడ్డారు. జిల్లా లో అక్కడక్కడ ఓ మోస్తారు వర్షా లు కురిసి ఆశలు చిగురింపజేసి నా, పూర్తిస్థాయిలో కురవకపోవడంతో సందిగ్ధం నెలకొంది. మెజార్టీ మండలాల్లోనూ సాధారణకంటే తక్కువగా వర్షపాతం నమోదైంది. కేవలం కొన్ని మండలాల్లో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదైంది. మే నెలాఖరు, జూన్‌లో కురుస్తోన్న ఓ మోస్తారు వర్షంతోపాటు చిరుజల్లులకు పలుచోట్ల రైతులు వరి, పత్తి, మొక్కజొన్న, కందులు, మినుములు, జొన్న, తదితర విత్తనాలను వేయడంతోపాటు వరి నారు మళ్లను కూడా పోశారు. వానాకాలం అదును దాటుతున్నప్పటికీ ఆశించినస్థాయిలో వర్షాలు కురవలేదు. వరుణుడు ముఖం చాటేయడంతో జిల్లాలో ఎండలు మండుతున్నాయి. ముందస్తు తొలకరి జల్లులకు విత్తనాలు విత్తుకున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో వానాకాలం సీజన్ అనుభవం దృష్ట్యా విత్తనా లు వేసేందుకు రైతులు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. వర్షాలు ముందస్తుగా మురిపించి, ఆ తర్వాత రైతులను ఏడ్పిస్తాయా? అని రైతులు ఆలోచనలో నిమగ్నమయ్యారు. విత్తనాలు పొలాల్లో వేసిన పక్షం లో మొక్కలు పెరిగి..., పొలాల్లో మొలిచినా మొక్కలు ఎండిపోయే ప్రమాదముందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.




- వర్షించు మేఘమా..? అంటూ ఎదురుచూపు - పలుప్రాంతాల్లో తొలకరి వర్షాలకు నాటిన విత్తనాలు - వర్షం కురిస్తేనే పంటలకు ప్రాణం

## నోటికొచ్చినట్లుగా మాట్లాడితే పార్టీ చూస్తూ ఊరుకోదు

### కొండ మురళికి కౌంటర్ ఇచ్చిన నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 20, ప్రజా జ్యోతి ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడితే పార్టీ ఊరుకోదని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళికి పరకాల ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. గురువారం వరంగల్ లో కొండా వ్యాఖ్యల నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో అత్యవసరంగా సమావేశమయ్యారు.

మిగతా 6లో...

## వరంగల్ కోర్టుకు బాంబు బెదిరింపు..




హనుమకొండ: వరంగల్ కోర్ట్ ప్రాంగణంలో బాంబు పెట్టినట్లు ఓ ఆగంతకుడు పోలీసులకు ఫోన్ చేసి బెదిరించాడు. ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. డయల్100 నెంబర్‌కి ఫోన్ చేసి చెప్పడంతో పోలీసులు వెంటనే అప్రమత్తం అయ్యారు. కోర్టు ప్రాంగణంలో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో కోర్టు ప్రాంగణంలో పెట్టిన ఆరు డిటోనేటర్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సకాలంలో పోలీసుల అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. కోర్ట్ పరిసరా ప్రాంతాలను పోలీసులు బాంబ్ స్క్వాడ్ సహాయంతో పరిశీలిస్తున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రజలను కోర్టు ప్రాంగణం నుంచి దూరంగా పంపించి వేశారు. ఫోన్ ఎక్కడ నుంచి వచ్చింది.. ఎవరు చేశారనే విషయంపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

## యోగా సాధనతో పరిపూర్ణ ఆరోగ్యం

**దామెర, జూన్20(ప్రజాజ్యోతి):** ప్రతిరోజు యోగ సాధన చేయటం వల్ల ఆరోగ్యకరమైన జీవన




శైలిని, పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని యోగ శిక్షకురాలు డా. ఇందిర అన్నారు. భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ, కేర్ ఫార్మసీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ యోగ శిక్షకురాలు ఇందిర పాల్గొని విద్యార్థులకు యోగ పాఠాలు నేర్పించి, యోగపై పూర్తిస్థాయి అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, యోగాను రోజు వారి జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని కోరారు. విద్యార్థులు తమ చదువులో, కుటుంబ వ్యవహారాల్లో ఉండే ఒత్తిడి అదిగమించేందుకు యోగా దోహదపడుతుందన్నారు. కార్యక్రమానికి బివిపి అధ్యక్షులు, కళాశాల ప్రిన్సిపాల్ డా. సుధీర్ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ యోగా ప్రాముఖ్యతను గుర్తించి ఆ దిశగా సాధన చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి యోగ, ధ్యానం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి ఆచరణలో పెట్టాలన్నారు. అనంతరం బివిపి కార్యదర్శి కె సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు అగర్వాల్ మాట్లాడుతూ ప్రతి మనిషి రోజూ ఏదో ఒక సందర్భంలో ఒత్తిడికి గురౌతూ జీవిస్తున్నాడని, యోగ ద్వారా ఒత్తిడిని తగ్గించి తమను తాము కాపాడుకోవచ్చన్నారు. ఒక భూమి, ఒక ఆరోగ్యం అనే నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేర్ కళాశాల సిబ్బంది రవిక్రిష్ణ, స్నిగ్ధ, మాధురి మరియు సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**గీసుగొండ, జూన్ 20 (ప్రజాజ్యోతి)::** ఆపదలో ఉన్న మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూతను అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు తోటి మిత్రులు. గీసుగొండ మండల కేంద్రానికి చెందిన తాటికొండ బ్రహ్మచారి ఇటీవల అనారోగ్య కారణంతో మరణించారు. తోటి మిత్రుడి తండ్రి చనిపోవడంతో పాటు మిత్రుడు శివుడు అనారోగ్యంతో ఉండడంతో 2000- 2001 ఎస్ఎస్సి బ్యాచ్ కు చెందిన స్నేహితులు రూ.26 వేలు అందచేశారు. ఈ కార్యక్రమంలో పసుల రాజేందర్, రాగిరి రాజేందర్, కోల రంజిత్, కోట బాబు, కోల విష్ణు చందర్, వజ్ర రాజు, ఎండి జహీర్, కోటఅశోక్, కురిమిళ్ళ వేణు, పసుల యుగేందర్, పసుల రమేష్, కె.రాజు, మహేందర్, సుందరయ్య, తదితరులు ఉన్నారు.

## అంగన్వాడిలో అక్షరాభ్యాసం



**మహాముత్తారం,జూన్ 20. ప్రజాజ్యోతి:** మండలంలోని ములుగుపల్లి అంగన్వాడి సెంటర్ ఒకటిలో టీచర్ ప్రమీల ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం మరియు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఏ ఎన్ ఎం శారద ఇతర అంగన్వాడి టీచర్లు రాజ సమ్మక్క స్వప్న చిన్నారుల తలిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ఎల్లయ్యను ఆసుపత్రిలో పరామర్శించి ఆర్థిక సహాయం

**-బిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి ,జూన్ 20 ,ప్రజా జ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం వెంకటేశ్వర పల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ గూబ ఎల్లయ్య ఈ రోజు రోడ్డు ప్రమాదంలో గాయపడి హన్మకొండ గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ



నాయకులు కర్ర రవీందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, కుందూరు యాదగిరిరెడ్డి,చిలువేరుసాయిగౌడ్,పోతులకొమురుమాళ్ళ,తదితర లు పాల్గొన్నారు.

## గాజర్ల రవి అలియాస్ గణేష్ పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**టేకుమట్ల జూన్ 20 ప్రజాజ్యోతి న్యూస్:** టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ నాయకుడు గాజర్ల రవి అలియాస్ గణేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి జిల్లా మారేడుమిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కింటుకూరు అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం జరిగిన ఎన్కౌంటరులో మరణించారు. మృతదేహం స్వంత గ్రామానికిరాగావిషయంతెలుసుకున్నభూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వెలిశాల గ్రామానికి వచ్చి పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,కత్తి సంపత్,



దసారపు సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలలోని అన్ని దేశాలకు ఒకే రూపీ విధానాన్ని ప్రవేశపెట్టాలి

**-నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ధరావత్ సాంబ నాయక్**

**-తెలంగాణ రాష్ట్రంలో లంబాడా కులస్థులకు గిరిజన శాఖకు మంత్రిని కేటాయించాలని డిమాండ్**

**-లంబాడా బాషా డి నోటిఫైడ్ కాలేనందున "నాయక్ పార్టీ" స్థాపించా**

**సంగెం,జూన్20(ప్రజాజ్యోతి):** ప్రపంచ దేశాలతో సున్నా ఒకటే...ఆ సున్నా మారుతే ప్రపంచ దేశాలు అభివృద్ధి చెందుతాయని నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ధారావత్ సాంబ నాయక్ అన్నారు.శుక్రవారం రోజున మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ...భారతదేశంలో లంబాడి బాష మాట్లాడేవారు రాజస్థాన్ లో బిసి,కర్ణాటకలో ఎస్సి,మహారాష్ట్రలో ఓసి,తెలంగాణ రాష్ట్రంలో లంబాడీలు ఎస్టీ,విరందరూ కలిసి మాట్లాడే బాష



లంబాడా బాష అని,ఈ రాష్ట్రాలలో వాడే బాష లంబాడి బాషా కావున ఈ బాషా డి నోటిఫైడ్ కాలేనందున "నాయక్ పార్టీ" స్థాపించడం జరిగిందని నాయక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ధరావత్ సాంబ నాయక్ అన్నారు.అదేవిధంగా లంబాడి బాష ప్రపంచ వ్యాప్తంగా ఉండగా,మరో బాషలైన ఎరుకలీ బాషా,అరే భాష,మాట్లాడేవారు ఉన్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా వరంగల్ జిల్లాలోని సంగెం గీసుగొండ మండలంలో ఈ బాషలను గ్రామపంచాయితిలో తీర్మానించడం జరిగిందని అన్నారు. ఈభాషలను తీర్మానించడంతో నాయక్ పార్టీ స్థాపించడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో మా కులస్థులకు గిరిజన శాఖకు మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో లంబాడి గ్రామపంచాయతీలు 5000 ఉండగా సర్పంచులకు బీఫాం గుర్తులు రావు అని,బ్యాలెట్ పేపర్లో వేరే గుర్తులు వస్తాయని లంబాడీలందరు నాయక్ పార్టీ వారేనని అని తెలిపారు.

## పెద్ద చెరువు భూముల కు హద్దులు ఏర్పాటు చేయాలి

**-తహశీల్దారు కార్యాలయం ఎదుట సిపిఐ, సిపిఎం ఆందోళన**

**గార్ల,జూన్ 20(ప్రజా జ్యోతి):** బిగార్ల: సీతంపేట సమీపంలో ఉన్న గార్ల పెద్ద చెరువులో యుద్ద ప్రతిపాదికన సర్వేలు చేపట్టి బౌండరీ హద్దులు,ట్రెంచ్ ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టె బోయిన శ్రీనివాస్,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు.గార్ల పెద్ద చెరువులో కబ్జా కు గురౌతున్న చెరువు శిఖం భూములను కాపాడాలని, బౌండరీ హద్దులు ఏర్పాటు చేయాలని సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట




శుక్రవారం ఆందోళన నిర్వహించారు.ఈ పత్రాన్ని రెవెన్యూ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి, సిపిఎం నాయకులు వి.పి.వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి,చింత ఎల్లయ్య, భాగం లోకేశ్వరావు, జక్క సత్యం,అలవాల రామకృష్ణ,కుంట రామకృష్ణ,ఎస్.నాగరాజు, కార్యకర్తలు, రైతులు ఉన్నారు.

# గాజర్ల గణేష్అంతిమయాత్రలోఎమ్మెల్సీ సిరికొండ

**టేకుమట్ల జూన్ 20 ప్రజాజ్యోతి న్యూస్:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామంలో గణేష్ గాజర్ల రవన్న అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి గాజర్ల అశోక్ ను కలిసి పరామర్శించినారు. ఆపరేషన్ కాగార్ ఆపేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని ఈ మారణ హోమం ఇంకెన్నాళ్లు కొనసాగిస్తారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించాడు మావోయిస్టులు చర్చలు చేస్తామని చెప్పినా వారిని పిట్ట పిల్లల దొరకబట్టి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారని ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. భారత్ పాకిస్తాన్ యుద్ధాలు చర్చలు చేసుకున్న మీరు మన దేశంలో అంతర్భాగమైన మనవాళ్ళతో ఎందుకు చర్చలు జరపరని ఇలాగే



చంపుకుంటూ పోతే సమస్యలు పరిష్కారం కావని ఏదైనా వారిని పిలిపించి వారి డిమాండ్లు విని సమస్య పరిష్కారం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు ఆది రఘు,నేరెళ్లరామకృష్ణగౌడ్,తోటసాగర్,కిరణ్,రాము,మల్లయ్య,తది తరులు పాలుగోన్నారు.

# పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలు

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 20:**
ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకుఈనెల 23న గణపురం మండల కేంద్రంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా నగదు పురస్కారాలు అందజేయనున్నట్లు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి, ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23న కట్కూరి అశ్విని జ్ఞాపకార్థం వారి తండ్రి కట్కూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి మొదటి రెండవ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ లు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలపై మరింత విశ్వసనీయత పెంచేందుకే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారు ఈ సందర్భంగా తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలలో ప్రజలు అందరు తమ పిల్లలను చేర్పించండి

**-తీన్మార్ మల్లన్న గణపురం మండల అధ్యక్షుడు గండు కరుణాకర్**

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 20:**
గణపురం మండలం బస్వారాజుపల్లి ప్రభుత్వ పాఠశాల లో సౌకర్యాలు మెరుగుపరుస్తున్నారు . ప్రభుత్వ పాఠశాల లో బోధించే ఉపాధ్యాయులు మంచి ప్రతిభావంతులు ఉన్నారు ప్రజలు వారి పిల్లలని తమ దగ్గరలోని ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని అనవసరంగా డబ్బులు ప్రయివేట్ విద్యా సంస్థలకి వృధా చేసుకోవద్దని తీన్మార్ మల్లన్న టీమ్ గణపురం మండల అధ్యక్షులు గండు కర్ణాకర్ ప్రజలకి సూచించారు. తాను కూడా తమ గ్రామం బాస్వరాజపల్లి లో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలకి అతని కూతురిని పంపిస్తున్నానని ప్రజలు కూడా ప్రభుత్వ పాఠశాలల వైపు చూడాలని, ముఖ్యంగా ప్రభుత్వ



ఉద్యోగులు ఉపాధ్యాయులు వివిధ పార్టీల నాయకులు, రాజకీయ నాయకులు తప్పనిసరిగా వాళ్ళ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని డిమాండ్ చేసారు. ఇలా చేస్తే ప్రజలకి ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలుగుతుందని తెలిపారు.

# నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై పీడీ యాక్ట్ నమోదు

**వరంగల్ సిటీ, జూన్ 20(ప్రజాజ్యోతి):**
రాష్ట్రంలో తొలిసారి నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై వరంగల్ పోలీస్ కమిషనర్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులతో పాటు కాలం తీరిన పురుగు మందులను విక్రయించిన వరంగల్ నగరం మట్టెవాడ ప్రాంతానికి చెందిన ఇరుకుళ్ళ వేద ప్రకాష్ పై వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను మట్టెవాడ ఇన్స్పెక్టర్ గోపి నిందితుడికి పరకాల జైలులో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు.పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు మరో ఆరుగురు నిందితులతో కలసి ఒక ముఠా ఏర్పడి కాలం తీరిన పురుగు మందులను ఫర్టిలైజర్ డీలర్ల నుండి తక్కువ డబ్బుకు కొనుగోలు చేయడంతో పాటు నకిలీ విత్తనాలు, పురుగు మందులను రైతులకు విక్రయిస్తుండగా మట్టెవాడ పోలీసులు గత నెల ఏప్రిల్ 7వ తారీఖున నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ ముఠా నుండి పోలీసులు సుమారు 49లక్షల 52వేల రూపాయల విలువ గల నకిలీ విత్తనాలు, పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడు మరోమారు గత నెల 26వ తారీఖున నకిలీ పురుగు మందులు విక్రయిస్తుడడంతో మట్టెవాడ




పోలీసులు మరోమారు అరెస్ట్ చేసి అతని నుండి 11వేల రూపాయల విలువ నకిలీ పురుగు మందులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కరీంనగర్ పోలీస్ స్టేషన్ లో సైతం ఇదే తరహా కేసులు నమోదు అయినట్లు సీపీ వెల్లడించారు.రైతులను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, పురుగు మందులను విక్రయిస్తే పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయబడుతుందని.. అలాగే ఎవరైనా విక్రయిస్తే 7799848333 నంబర్ కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# అధ్యాపకుల కోసం దరఖాస్తుల స్వీకరణ

**మహాముత్తారం,జూన్ 20. ప్రజాజ్యోతి:**
మండలంలోని దొబ్బలపాడు మోడల్ స్కూల్ 2025-2026 విద్యాసంవత్సరానికి పిజిటి ఫిజిక్స్ కామర్స్ పోస్టులను గంటల ప్రాతిపదికన పని చేయుటకు భర్తీ చేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ భూక్యా రవి తెలిపారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 24 తేదీలోపు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.దీనికిగాను ఎమ్మెస్సీ బీఈడీ సంభందిత సబ్జెక్టుల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ తో పాటు బీఈడీ అర్హత.నెలకు 18,200 రూపాయల చొప్పున జీతం చెల్లించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ రవి ప్రకటనలో పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు 8985133040 సంప్రదించాలని కోరారు.

# విద్యార్థులు దురాలవాట్లకు దూరంగా ఉండాలి

**మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**

**గణపురం ఎస్ఐ రేఖ అశోక్**

**గణపురం ప్రజాజ్యోతి జూన్ 20:** విద్యార్థులు దురాలవాట్లకు దూరంగా ఉండాలని విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లు అలవర్చుకొని కనిపెంచిన తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పుట్టిన గ్రామానికి మంచి పేరు తేవాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. శుక్రవారం పీఎం శ్రీ మోడల్ పాఠశాలలో విద్యార్థులకు గణపురం ఎస్ఐ అశోక్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలన, ఆన్ లైన్ లో జరిగే ఆర్థిక మోసాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మత్తును కలిగించే మాదక ద్రవ్యాలను వాడొద్దని వాటికి దూరంగా ఉండాలని వినియోగిస్తే కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు.ఆర్థిక మోసాలకు కారణమైన అనవసరపు మెసేజ్ లు, వాటి లింకులు ఓపెన్ చేసి రిప్లై ఇస్తే కలిగే ఆర్థిక నష్టాలను ఈ సందర్భంగా వివరించారు.మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఈ.తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు తమ పూర్తి సమయాన్ని చదువుకోసం కేటాయించి గొప్ప ప్రయోజకులు కావాలని అందుకోసం ఇలాంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ..మాదక ద్రవ్యాలు వినియోగిస్తే మన శరీరంపై కలిగే దుష్ప్రభావాలను విద్యార్థులకు చక్కగా వివరించారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంగనవాడి కేంద్రంలో పలకల పంపిణి

**రఘునాథపల్లి, జూన్ 20,( ప్రజాజ్యోతి):** స్థానిక లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అంగన్వాడి కేంద్రం లో విద్యార్థులకు పలకలు, బలపాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్ కుమార్,క్లబ్ పూర్వ అధ్యక్షులు లక్ష్మణ్, కార్యదర్శి కె ప్రదీప్ కుమార్, కోశాధికారి కోళ్ళ రాజు, సభ్యులు కూరెళ్లి వేద కుమార్,రహీం, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రేమ విఫలమై యువకుడు ఆత్మహత్య

**రఘునాథపల్లి, జూన్ 20( ప్రజాజ్యోతి):**
ప్రేమించిన యువతి దక్కక పోవడంతో తీవ్ర మనోవేదన గురై యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మండల గూడెం గ్రామానికి చెందిన డ్యాగల కిరణ్ యాదాద్రి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని జైన పెళ్లి గ్రామ శివారులో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నడు గ్రామస్తులు తెలిపిన వివరణ ప్రకారం మృతుడు కిరణ్ హైదరాబాదులో చిక్కడపల్లి నివాసం ఉంటూ అమెజాన్లో కొరియర్ బాయ్ గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు అదే సమయంలో యువతతో ప్రేమలో మునిగి విఫలమైన ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు మృతునికి తల్లిదండ్రులు సోదరుడు ఉన్నారు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



# జూన్ 26న సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

**-సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ్ నాయక్**



**బయ్యారం,జూన్ 20. ప్రజా జ్యోతిః** సేవాలాల్ రాష్ట్ర మహాసభను జూన్ 26, గురువారం మధ్యాహ్నం 12-00గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ నందు జరుపబడును.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాతీయ, రాష్ట్ర పాత కమిటీలు రద్దు చేస్తూ, నూతన కమిటీ మరియు అనుబంధ కమిటీలు ఎన్నిక నిర్వహించడం జరుగుతుంది.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్ళు గడుస్తున్నా రాజ్యాంగం ఇచ్చిన ఫలాలు గిరిజనులకు దరిచేరలేదు. అందుకు నిదర్శనం నేటికి ఆర్ధికంగా, సామాజిక, సాంఘీక సమానత్వం రాకపోవడం, వివక్షను అనుభవిస్తూ, అర్ధాకలితో, హత్యాచారాలతో, ఏజన్సీలో అనారోగ్య సమస్యలతో దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని అర్ధాయుషుతో జీవనం కొనసాగిస్తున్నారు. న్నారు. నేటికి గిరిజనులకు మెరుగైన విద్య, వైద్యం అందక, బలమైన పౌష్టికాహారం అందక, సరియైన ఉపాధిలేక 50 శాతం గిరిజనులు ఉన్నారంటే అతిశయోక్తికాదు.సేవాలాల్ సేన సెప్టెంబర్-9, 2015న రి.నెం. 927/2015ను వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్ నాయకత్వంలో స్థాపించిన విషయం మనందరికి తెలిసిందే.రామ్ రామ్ మహారాజ్ దివ్యహస్తముల మీదుగా ఆనాటి తెలంగాణ మంత్రి ఈటెల రాజేందర్ సమక్షములో ప్రారంభించుకున్నాము. సేవాలాల్ సేన స్థాపన ముందు, స్థాపన తరువాత స్పష్టమైన తేడాను చైతన్యాన్ని, మన జాతికి ఘనమైన మార్పుకు కారణమైనది.ఈ సభ ఉద్దేశ్యం ముఖ్యంగా బంజారా బిడ్డల హక్కులకై,

**-సేవాలాల్ ప్రధానమైన డిమాండ్స్ః**కాంగ్రెస్ ప్రభుత్వం బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలి.నామినేటెడ్ పదవులలో సముచిత స్థానం కల్పించాలి. తిరుమల తిరుపతిలోని హతిరాం బావాజీ మఠ్ మహంతిగా బంజారా సాధువుని నియమించాలి.హతిరాం మఠ్ ఆస్తులను కాపాడాలి.గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ పెంచాలనే కాంగ్రెస్ హామీని నిలబెట్టుకోవాలి. ప్రస్తుత జి.ఓ.నెం. 33 ద్వారా అమలు అవుతున్న 10% కాపాడాలి. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలి. జి.నెం.3 స్థానంలో వేరొక జి.ఓ. ద్వారా 100% ఉద్యోగాలు ఏజన్సీ గిరిజనులకు అమలు చేయాలి. ఎస్సి/ఎస్టీ ప్రమోషన్లలో అడక్వేసిని తొలగించాలి. ప్రత్యేక ఎస్టీ కమీషన్ నియమించాలి. ప్రైవేటు రంగాలలో ఎస్సీ, ఎస్టీ, బిసి లకు రిజర్వేషన్ కల్పించాలి.ఎస్టీ పెండింగ్ సబ్సిడీ నిధులను తక్షణమే విడుదల చేయాలి. హైదరాబాద్ బస్తీలలో నివాసం ఉంటున్నప్రతి గిరిజన బిడ్డకు 120 గజాల భూమిలో ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలి. (సింగరేణి బస్తీ, ఎన్.టి.ఆర్.నగర్ బస్తీ తదితర బస్తీలు) నిరుద్యోగులకోసం జాబ్ క్యాలండర్ విడుదల చేయాలి. మైదాన ప్రాంతంలో 5 ఐటిడిఏలు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని తక్షణమే ఏర్పాటుచేయాలి.ఈ మహాసభలో మాళోత్ సైదా నాయక్,భూక్యా సంజీవ్ నాయక్, సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు.రమేష్ గిరిజి మహారాజ్,లకావత్ స్వరాజ్ నాయక్,నూనావత్ అశోక్ నాయక్,శ్రీనివాస్ నాయక్, కిషన్ నాయక్, దుర్గ,తదితర నాయకులు పాల్గొంటారు.

# మానవ అవయవ దానానికి మించిన గొప్ప దానం లేదు

**- కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి**

**హసన్ పర్తి, జూన్-20(ప్రజాజ్యోతి):** మరణానంతరం శరీర దానం, అవయవ దానం చేయడం సమాజానికి గొప్ప సేవయని వరంగల్ కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె. అశోక్ రెడ్డి అన్నారు. వరంగల్ కిట్స్ కళాశాలలోని పూర్వ విద్యార్థి యొక్క తండ్రి నాగవల్లె అశోక్ తన శరీరాన్ని మరణానంతరము వరంగల్ లోని కెఎంసిలోని అనాటమీ విభాగానికి సదాశయ ఫౌండేషన్, జెవివి వరంగల్ ద్వారా దానం చేయడానికి అంగీకరించిన అంగీకార పత్రాన్ని ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డికి శుక్రవారం కిట్స్ కళాశాలలో ప్రదానం చేశారు.నాగవల్లె అశోక్ కుమారుడు హేమంత్ కుమార్ 2020లో కిట్స్ వరంగల్‌లో బి. టెక్ మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. అతను గేట్ స్కోర్ ద్వారా సెంట్రల్ యూనివర్సిటీ లో ఎం.టెక్ చేసాడు. ప్రస్తుతం హేమంత్ కుమార్ హైదరాబాద్‌లోని (ఇంటర్నేషనల్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ సెంటర్) ఎఆర్‌సిఐలో పరిశోధనా స్కాలర్‌గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి మాట్లాడుతూ అవయవ దానం, రక్తదానం మరియు శరీర దానం సమాజానికి చేసే గొప్ప సేవ అని నొక్కి చెప్పారు. వైద్య సంస్థకు శరీర దానం యొక్క ప్రధాన లక్ష్యం వైద్య నైపుణ్యాన్ని పెంపొందించడానికి వైద్య విద్య, పరిశోధనలను ముందుకు తీసుకెళ్లడం. దానం చేయబడిన శరీరాలను శస్త్రచికిత్స పద్ధతులను అభ్యసించడానికి,



శరీర నిర్మాణ శాస్త్రాన్ని బోధించడానికి మరియు చివరికి భవిష్యత్ వైద్యులకు ప్రయోజనం చేకూర్చడానికి ఉపయోగిస్తారు. ఈ విరాళ శరీర దానంలు మానవ శరీరం గురించి లోతైన అవగాహనను పెంపొందించడంలో సహాయపడతాయి. ఇది వైద్యులకి ఆవిష్కరణ మరియు ప్రేరణ నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి దారితీస్తుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,కిట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి, రిజిస్ట్రార్, ప్రొఫెసర్, ఎం. కోమల్ రెడ్డి,ప్రొఫెసర్ శ్రీకాంత్ పబ్బా, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పిఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకరా చారి, అధ్యాపకులు సర్టిఫికేట్ అందుకున్న కిట్స్ పూర్వ విద్యార్థి తండ్రి ఎన్. అశోక్‌ను అభినందించారు.

# డబల్ బెడ్ రూమ్ లో ఉన్నవారికి ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

**రఘునాథపల్లి, జూన్ 20( ప్రజాజ్యోతి):** సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కడియం శ్రీహరి ఎమ్మెల్యే నీ సిపిఐ జిల్లా నాయకత్వం కలవడం జరిగింది కంచనపల్లిలో డబల్ బెడ్ రూమ్ నియోజకవర్గంలో ఇందిరమ్మ గురించి కలవడం జరిగింది సిపిఐ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే రాజిరెడ్డి మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండల్లో ఉన్నవారికి పట్టాలు ఇవ్వాలని నీళ్ల వసతి కల్పించాలని కరెంటు సౌకర్యం కల్పించాలని అదేవిధంగా నియోజకవర్గంలో సిపిఐ పార్టీకి గతంలో కొన్ని ఇండ్లు ఇస్తానంటే లిస్టు తయారుచేసి ఇవ్వడం జరిగింది ఇవన్నీటిమీద కడియం శ్రీహరి సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా నాయకులు పాతూరు సుగుణమ్మ, ఆది సాయన్న, ఆకుల శీను, కావటి యాదగిరి, మండల నాయకులు పసుల దానేలు, కందుకూరి మల్లేశం, వెంకటయ్య,కృపానందం, శ్రీలత, గౌంగళ్ళ అనిత, శోభ, అనిత తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులలో భూ సమస్యల కు పరిష్కారం

**-హసన్ పర్తి తహసీల్దార్ చల్లా ప్రసాద్**



**హసన్ పర్తి, జూన్-20(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమలు చేస్తుందని, భూ సమస్యలున్నవారు భూ భారతి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలని హసన్ పర్తి తహసీల్దార్ చల్లా ప్రసాద్ అన్నారు. శుక్రవారం హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో రెవెన్యూ అధికారులు భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న రైతులు, స్థానికులతో తహసీల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ ఎలాంటి భూ సమస్య ఉందని, కాస్తులో ఉన్నారా, సాదాబైనామాకు దరఖాస్తు చేశారా, భూములు అమ్మిన వారికి పాసుబుక్కులు ఉన్నాయా, లేదా, భూములకు సంబంధించి ఎలాంటి ఆధారాలతో క్రయవిక్రయాలు చేశారు, తదితర భూ సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సులో భూ సమస్యను గురించి దరఖాస్తు చేసుకున్నట్లయితే, తహసీల్దార్ సంబంధిత సమస్యపై విచారణ సాగిస్తారని రైతులు, స్థానికులకు సూచించారు.రైతులు తమ భూ సమస్యను పేర్కొంటూ రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ ఎండి. రహీం పాషా, ఆర్ఐ ఫాజిల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ మైదానంలో సెలక్షన్

**తెలంగాణ రాష్ట్రంలో స్పోర్ట్స్ స్కూల్ 2025బి2026 సంవత్సరానికి 4 తరగతి సెలక్షన్.**

**జిల్లా కమ్యూనిటీ మొబినేషన్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి.**

**మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ..**





**ఎల్కతుర్తి జూన్ 20 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని శుక్రవారం ఉదయం స్పోర్ట్స్ స్కూల్లో అడ్మిషన్ పొందుటకు 4వ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థినీలకు మండల స్థాయిలో కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ మైదానంలో సెలక్షన్ జరిగినవి కార్యక్రమానికి హాజరైన జిల్లా కమిటీ మొబినేషన్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ. ఈరోజు సెలెక్ట్ అయిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే సెలక్షన్ కు అర్హత ఉంది క్రీడా పాఠశాలలో అడ్మిషన్ పొందాలని ఈ సందర్భంగా తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ మాట్లాడుతూ. ప్రతి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు యోగా లాంటివి నేర్పించి వారి చొరవతో ముఖాభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులలో ప్రతిభ కనబరిచిన పదిమంది బాలురు 10 మంది బాలికలు మొత్తం 20 మంది విద్యార్థులను ఈరోజు ఎంపిక చేసి జిల్లా స్థాయి సెలక్షన్స్ కు పంపడం జరిగింది అని తెలియజేశారు. ఆ తదుపరి జిల్లా పరిషత్ బాలికల పాఠశాల దామెరలో సామూహిక వన మహొూత్సవం కార్యక్రమం సీఎంవో అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మొక్కలను విధిగా ఇచ్చే బాధ్యత వాటిని రక్షించే బాధ్యత ప్రతి విద్యార్థి తీసుకోవాలని ప్రతి పాఠశాల పచ్చదనంతో ఆకర్షనీయంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మొక్కలు నాటిన పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు విద్యార్థులు హాజరైన అధికారులు అందరూ పాల్గొని నాటడం జరిగింది మండలంలో పనిచేయుచున్న ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు రాముడు, ప్రేమ్, ప్రసాద్, సుధాకర్, దివ్య, స్వరూప, శ్రీకాంత్, ఉపాధ్యాయులు తిరుపతి, హరికృష్ణ, శ్రీనివాస్, ఎం ఆర్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

**-సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్**

**హసన్ పర్తి, జూన్-20(ప్రజాజ్యోతి):** జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం హసన్ పర్తి లోని శుభమస్తు గార్డెన్స్ లో బొంకూరి నాగరాజు అధ్యక్షతన మున్సిపల్ కార్మికుల మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రాగుల రమేష్ మాట్లాడుతూ 2019లో కరోనా కాలంలో కార్మికుల హక్కులను కాలరాస్తూ బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో నాలుగు లేబర్‌కోడ్లు తీసుకువచ్చిందని తెలిపారు. దీనిలో భాగంగా ఫ్యాక్టరీస్, షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టాలు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోనూ 8 గంటల పని స్థానంలో 10 గంటల పనిదినంగా మార్పు చేసిందని తెలిపారు. రక్షణ సౌకర్యాలు కల్పించకుండా మహిళలతో రాత్రి షిఫ్టులలో పనిచేయించుకునేందుకు యాజమాన్యానికి స్వేచ్ఛ ఇస్తూ, శ్రామిక మహిళల హక్కులను కాలరాస్తూ చట్టంలో సవరణలు తెచ్చిందని ఆయన పేర్కొన్నారు. లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, అన్ని ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపివేయాలని, మున్సిపల్, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, సమగ్ర శిక్ష, నేషనల్ హెల్త్ మిషన్, 108, 104, ఆరోగ్యమిత్ర తదితర చిరుద్యోగులు, కార్మికులకు కనీస వేతనాలు, పెన్షన్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, రక్షణ సౌకర్యాలు, నిబంధనలు అమలు చేయకుండా రాత్రిపూట మహిళలు పనిచేయాలనే ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని డిమాండు చేసింది. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని, కౌలురైతులకు అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేయడంతోపాటు నూతన కౌలుచట్టం




చేయాలని కోరింది. ఉపాధిహామీ రోజు వేతనం రూ.600 చెల్లించాలని, పట్టణ ప్రాంతాల్లోనూ పథకం అమలు చేయాలని, కనీస పెన్షన్ రూ.9,000 చెల్లించడంతోపాటు సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని రమేష్ కోరారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు బరుపట్ల మహేష్, పుల్ల అశోక్ లు మాట్లాడుతూ విద్యుత్ సవరణ చట్టం రద్దు చేయాలని, స్మార్ట్‌మీటర్లు బిగించరాదని, భవన నిర్మాణం, ట్రాన్స్‌పోర్ట్, హమాలీ కార్మికులతో సహా అసంఘటిత రంగ కార్మికులందరికీ సాంఘిక భద్రత కల్పించాలని. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయడంతోపాటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు మినిమం టైమ్‌స్కేల్ అమలుకు రమేష్ డిమాండు చేశారు. వీటిపై జూలై 9న రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు గ్రామీణ ప్రాంతంలో ఆందోళనలకు పిలుపునిచ్చాయని, ఈ నేపథ్యంలో సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు హసన్ పర్తి మండల నాయకులు సందేల బిక్షపతి, సంఘాల రాజు, సంఘాల సందీప్, మహిళా నాయకులు దేవమ్మ, సునీత, రజిత, మమత పాల్గొన్నారు.

# విహారి సంఘం ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్తలకు సన్మానం

**వరంగల్ సిటీ, జూన్ 20(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగశాయిపేట పరిధిలోని పురాతన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ధర్మకర్తల కమిటీని ఇటీవల నియమించారు. అందులో నియమించబడిన ఆవునూరి కుమారస్వామి(గడ్డం), సోమ అనిల్ ను శుక్రవారం స్థానిక విహారి పరపతి సంఘం సభ్యులు శాలువా, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. రామాలయం అభివృద్ధికి, ప్రజలలో ఆధ్యాత్మిక భావన పెంపుదలకు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో విహారి పరపతి సంఘం బాధ్యులు గుండు బాబూరావు, గంద్రాతి కుమార్ (జీకే), బక్కి రవీందర్, బత్తిని



రవి, టీవీ రఘురామ్, నాగపురి బాలకృష్ణ, గౌడ సాంబయ్య, గుండు సత్యం, కెంచ రమేష్, మండల సురేష్, జంజీరాల సురేష్ తదితర మిత్ర బృందం పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్



**ఎల్కతుర్తి జూన్ 20 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో సూరారం గ్రామానికి చెందిన భాష బోయిన రవి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని భాష బోయిన రవి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి ఆయన మృతికి గల కారణాలు తెలుసుకొని ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు ఆ కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, తంగెడ నగేష్, తంగెడ మహేందర్, హింగే రవీందర్, కుర్ర సాంబమూర్తి గౌడ్, ఎల్తూరి స్వామి, ప్రహల్లారావు, ఎర్రబెల్లి సంపత్ రావు, దూలం సుధాకర్, భాషబోయిన కొమురయ్య, సురేష్, వేముల సమ్మయ్య, సాతూరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం

**ఎస్ ఆర్ ఆర్ శ్రీనివాసరెడ్డి**

**గ్రామీణ యువకులకు క్రికెట్ కిట్ల పంపిణీ**

**రాయపర్తి ,జూన్ 20, ప్రజా జ్యోతి:** క్రీడలతో శారీరిక దారుఢ్యం తో పాటు మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారంరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన



ప్రత్యేక సమావేశం లో రాయపర్తి గ్రామం, రావుల తండా యూత్ నాయకులు వినతి మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరు యూత్ కమిటీ లకు క్రికెట్ కిట్ లను పంపిణి చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. అనంతరంఈ కార్యక్రమంలో రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, %జా==% ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు లిబాలరాజు, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, గాదె రవీందర్ రెడ్డి, ఎండీ యూసఫ్‌స్థానిక నాయకులు అయిన మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, పార్టీ ముఖ్య నాయకులు ఎండీ అక్బర్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, ఉబ్బని కిషోర్ తదితరులు పాల్గొన్నారూ.

# రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ పంపిణీ

**- జిల్లాలో సన్న బియ్యం పంపిణీ వంద శాతం పూర్తి**

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)సిహెచ్ మహేందర్ జీ**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** మారుమూల ప్రాంతమైన ములుగు జిల్లాలో రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ వంద శాతం పూర్తి చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) సి హెచ్ మహేందర్ జీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ (జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సన్న బియ్యం)ప్రజా పంపిణీ వ్యవస్థ చౌక ధరల దుకాణాల ద్వారా ఈ నెల 1 నుండి ప్రారంభించడం జరిగింది. జిల్లాలోని 222 రేషన్ షాపుల ద్వారా ఈనెల 19 నాటికి కేవలం 19 రోజుల్లో 5,218 మెట్రిక్ టన్నులు సన్న బియ్యంను లబ్ధిదారులకు పంపిణీ చేసి రాష్ట్రంలో ములుగు జిల్లా ముందంజలో ఉందని అన్నారు. దీనికిగాను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో రేషన్ కార్డు దారులకు ఇబ్బందుల కలుగకుండా రేషన్ సన్న బియ్యం లబ్దిదారులకు100 శాతం పంపిణీ చేయడం జరిగిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# నూతన దంపతులను ఆశీర్వదించిన ప్రజా సంఘాల నాయకులు

**ములుగు జూన్ 20 (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం పస్రా పిఎస్ఆర్ గార్డెన్స్ లో నద్దునూరి మధు - మనీషాల వివాహానికి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, టిపిఎస్ నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు ఇరుగు పైడి మాదిగ, ఎంఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యాం మాదిగ, తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ, గజ్జెల ప్రసాద్ ఎంఎస్పీ అధికార ప్రతినిధి, కాంగ్రెస్ నాయకుడు బొచ్చు సమ్మయ్య, పులి రాజేందర్, భద్రయ్య, కాకి సతీష్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



# సెంటర్ లైటింగ్ సిస్టం ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 20, ప్రజా జ్యోతి**
పశ్చిమ నియోజవర్గ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం రోజున 49 వ డివిజన్ లో రూ. 41 లక్షలతో రెవెన్యూ కాలనీ నుండి ఆటో స్టాండ్ జంక్షన్ వరకు సెంటర్ లైటింగ్ సిస్టమ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.

**కాపువాడలో సీసీ రోడ్లు, సైడ్‌డ్రైన్ శంకుస్థాపన.**
కాపువాడలో సీసీ రోడ్లు, సైడ్‌డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని శుక్రవారం రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , నగర మేయర్ గుండు సుధారాణితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్‌ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ




**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 20, ప్రజా జ్యోతి.**
కాంగ్రెస్ పాలనలో వరంగల్ వైద్య హబ్ గా రూపుదిద్దుకుంటో ందని, అన్ని రకాల సేవలతో ప్రత్యేకంగా నిలుస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం కాకతీయ మెడికల్ కళాశాలలో మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్ ను స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ వైద్య విద్యార్థులు పాఠ్యాంశాలకే పరిమితమవకుండా.. పరిశోధనలపై దృష్టిసారించేందుకు ఈ యూనిట్ దోహదం చేస్తుందని తెలిపారు. యూనిట్ ద్వారా పరిశోధనలు చేపడితే వైద్యశాస్త్ర పురోగతి మరింత సుసాధ్యం అవుతుందని ఎంపీ అన్నారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులకు ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, కేఎంసి ప్రిన్సిపల్ రామ్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



# నోటికొచ్చినట్లుగా మాట్లాడితే పార్టీ చూస్తూ ఊరుకోదు

## కొండ మురళికి కౌంటర్ ఇచ్చిన నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 20, ప్రజా జ్యోతి**
ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడితే పార్టీ ఊరుకోదని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళికి పరకాల ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. గురువారం వరంగల్ లో కొండా వ్యాఖ్యల నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో అత్యవసరంగా సమావేశమయ్యారు. ఈ సమావేశానికి కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, బస్వరాజు సారయ్య, సుధారాణి హాజరయ్యారు. సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నేతలు నోటికొచ్చినట్లుగా ఏది పడితే అది మాట్లాడితే పార్టీ చూస్తూ ఊరుకోదని అన్నారు. ఇబ్బందులు ఏమైనా ఉంటే పార్టీ నాయకత్వానికి చెప్పుకోవాలని అన్నారు. ఇలా అడ్డగోలుగా రోడ్లపై మాట్లాడటం మంచి పద్ధతి కాదన్నారు. ఈ పాపాలను తాము ఎక్కువ కాలం మోయలేమని స్పష్టం చేశారు. పార్టీ అధినాయకత్వం ఈ అంశంపై వెంటనే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ప్రతి నియోజకవర్గంలో గొడవ పెట్టాలని చూస్తున్నారని, ఇందులో తాడోపేడో తేల్చాల్సిందేనని అన్నారు. పార్టీకి నష్టం కలుగుతుంటే తమకు బాధ కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల నిర్ణయం మేరకు తదుపరి చర్యలు ఉంటాయని, అందరం కలిసి అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

## యోగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

## యోగ గురువు కొలుగూరి రాజేశ్వరరావు



**పరకాల, జూన్ 20, ప్రజా జ్యోతి**
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం రోజున పతంజలి యోగ పరకాల శాఖ ఆధ్వర్యంలో పరకాల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో యోగా దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని, పతాంజలి యోగ ఆధ్వర్యంలో ప్రతి ఏటా యోగా దినోత్సవం గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని, పదిహేను రోజులుగా పరకాల లోని గణపతి డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రతిరోజూ యోగా గురువు కొలుగూరి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో తరగతులు జరుగుతున్నాయి. పట్టణానికి చెందిన యోగా సాధకులు పెద్ద సంఖ్యలో యోగా తరగతులలో శిక్షణ పొందుతున్నారని రేపు వ్యవసాయ మార్కెట్లో యోగా దినోత్సవం నిర్వహణకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని ప్రజలందరూ పాల్గొని యోగా దినోత్సవం విజయవంతం చేయాలని కోరారు.

# గాజర్ల రవికి నివాళులు అర్పించిన సోదా



**పరకాల, జూన్ 20, ప్రజా జ్యోతి**
ఎన్ కౌంటర్ లో మృతి చెందిన మావోయిస్టు అగ్రనేత కేంద్ర కమిటీ సభ్యులు, నార్త్ తెలంగాణ డివిజన్ కమిటీ, స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గాజర్ల రవి అలియాస్ (గణేశ్, ఉదయ్) స్వగ్రామమైన భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామంలో గాజర్ల రవి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణ , జి డబ్ల్యు ఎం సి కార్పొరేటర్ సోదా కిరణ్, బిసింధర్, పరకాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఏకు రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు మునిగంటి విష్ణువర్ధన్, బొచ్చు జెమిని తదితరులు పాల్గొన్నారు.

# పల్లాను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 20, ప్రజాజ్యోతి**
ఇటీవల కాలు గాయంతో హాస్పిటల్ లో చేరి, ఆపరేషన్ చేయించుకొని హాస్పటల్లో చికిత్స పొందుతున్న జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ని కలిసి పరామర్శించిన మాజీ ఉప ముఖ్యమంత్రి మహ్మద్ అలీ, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు, మాజీ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ కే.వాసుదేవరెడ్డి, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.